



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 29 అక్టోబర్ 2025 - పేజీలు 9


# ఇప్పటివరకు ఒక లెక్క..
# ఇక నుండి నా లెక్క..!

రోజులు మారాయ్..
నేను వచ్చాను...
ప్రోటోకాల్ ఎక్కడ..

చాలామంది కొత్త వ్యక్తులు వచ్చారు..

చట్టంలోనూ కఠినమైన
నిబంధనలు అమలుచేయాలా..!

ఐరన్ స్పాట్ టెస్ట్ కిట్లకు
పని చెప్పేలా..

వింతైన ధోరణిలో
వ్యవహరిస్తున్న సివిల్ సప్లై శాఖ




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నేను వచ్చాను...! వారం అవుతుంది...!ప్రోటోకాల్ ఎక్కడ...! చాలామంది కొత్త వాళ్ళు వచ్చారు ...! కొంతమంది ఇంకా కలవలేదు...! ఎవరు అలుసుగా తీసుకోవద్దు.. ఇప్పటివరకు ఉన్న వాళ్ళు ఏం చేశారో తెలియదు... మళ్లీ పాత విధానాలు కొనసాగించాల్సిందే.. పౌర సరఫరాల శాఖలో అక్రమ రేషన్ రవాణాపై ప్రభుత్వం కన్నెర్ర చేస్తోంది. రేషన్ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కొత్త మిషన్లు కూడా వచ్చాయి. ఇక వాటికి కూడా మనం పని చెప్పాల్సి ఉంటుంది.. ఎవరెవరో ఎవరెవరినో కలుస్తున్నారని తెలుస్తోంది.. మంచిదే.. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. అందరితో మంచిగానే ఉండాలని చూస్తున్నాం. కలిసి వచ్చిన వారిని కలుపుకుపోతాం.. ఆ తర్వాత సమస్యలు వస్తే అప్పుడు ఆలోచిద్దాం.. అంటూ పౌర సరఫరాల శాఖలో ఓ అధికారి తనదైన శైలిలో కొందరి వద్ద ఈ రకమైనటువంటి వ్యాఖ్యలు చేసినట్లుగా బహిరంగంగా చర్చ జరుగుతోంది. వాస్తవాలు ఏమైనాప్పటికీ

2 లో

## పునరావాస కేంద్రాలను
# తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉంది. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మంగళవారం ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించారు. ఇందులో నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసుల ఉన్నారు. తుఫాను నేపథ్యంలో సహాయ పునరావాస కార్యక్రమాలను, సన్నద్ధత ఏర్పాట్లను పరిశీలించారు. బుడంపాడులో పీకల వాగు అవుట్ ఫ్లో డ్రెయిన్ పరిశీలించారు. డ్రెయిన్ లో వరద నీరు సక్రమంగా ప్రవహించేలా అడ్డంకులు తొలగించాలని, నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అవుట్ ఫ్లో డ్రెయిన్ లో ప్లాస్టిక్ , ఇతర వ్యర్థాలు అడ్డుకోవడానికి ఏర్పాటుచేసిన ఇనుప జల్లెడ వల్ల వరద నీరు ప్రవాహానికి ఇబ్బంది ఉందని వెంటనే దాన్ని తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. బుడంపాడు విష్ణు సదనములో, స్తంభాల గరువు

వివరాలు 2 లో

# నెగ్గిన.. అవిశ్వాసం..!

- అవిశ్వాసానికి మద్దతుతెలిపిన 8 మంది సభ్యులు
- కూటమికి దక్కనున్న ఎంపిపి పీఠం
- పీఠాన్ని కాపాడుకొనేందుకు కనీస ప్రయత్నం కూడా చేయని వైకాపా

వివరాలు 3లో...

# సైక్లోన్ మొంథా ఉద్రిక్తత

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇరిగేషన్ శాఖ అప్రమత్తం
ప్రధాన ప్రాజెక్టులు, కాల్వలపై కఠిన పహారా

4 లో



# పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్





**మొదటి పేజీ తరువాయి**

మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ పారిశుధ్యం, మంచినీరు భోజన సౌకర్యాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఉన్న పిల్లలకు పాలు అందించాలని, అల్పాహారం, భోజనం, సురక్షితమైన తాగునీరు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగానికి ప్రజల సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కేంద్రాల్లో మంచి ఆహార పానీయాలు, వసతి కల్పించడం జరిగిందని చెప్పారు. తాడికొండ మండలం అమరావతి రహదారిపై లాం వాగులో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. తుళ్లూరు లో రాజధాని ప్రాంత పనులు నిర్వహిస్తున్న ఆర్ వీ ఆర్ సంస్థ కార్మికుల తాత్కాలిక వసతి కేంద్రాలను పరిశీలించారు. తుఫాను గాలులు నేపథ్యంలో తాత్కాలిక షెడ్లుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటే కార్మికులను వెంటనే రక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని దీంతోపాటు డివిజన్, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలియజేయవచ్చని, అలాగే సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులపై తక్షణం స్పందించడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలిసి మంగళగిరి రెవిన్యూ డివిజన్ తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం కమ్యూనిటీ హాల్లో, ఇప్పటం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**ప్రత్తిపాడు:** నియోజకవర్గం ప్రత్తిపాడు లోని పునరావస కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ వకీల్ జిందాల్ పునరావాస్ కేంద్రంలోని వారికి భోజనాలు వడ్డించిన జిల్లా ఎస్పీ, ప్రత్తిపాడు తాసిల్దార్ సుజాత దేవి ఎంపీడీవో శివపార్వతి పాల్గొన్నారు.



## సహాయ చర్యల్లో నిమగ్నమైన అధికారులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను తీవ్ర తుఫానుగా బలపడటంతో సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నమైనారు. దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం లేకుండా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు .దుగ్గిరాల గ్రామంలోని పల్లపు ప్రాంతాల్లో ప్రత్యేక అధికారి టి. నరసింహారెడ్డి, ఎండిఓ ఏ .శ్రీనివాసరావు, ఎమ్మార్వో ఐ .సునీత, ఎస్సై ఎస్. వెంకట రవి పర్యటించి తుఫానుపై అవగాహన కల్పిస్తూ. ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని యాదవపాలెం, మార్కెట్ యార్డ్ కాలవకట్ట, ఎం.జె. నగర్, చెన్నకేశవ నగర్‌లలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు .దుగ్గిరాల మండలంలోని దుగ్గిరాల, ఈమని ,పెద కొండూరు ,చిలువూరు గ్రామాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలించారు . మండలంలోని నాలుగు పునరావాస కేంద్రాల్లో 72 కుటుంబాలకు సంబంధించి 168 మందిని కేంద్రాలకు తరలించి అన్ని ఏర్పాట్లను చేశారు. వైద్యులు అబ్దుల్ రహమాన్ అవసర నిమిత్తం అందుబాటులో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఎమ్మార్వో సునీత, ప్రత్యేక అధికారి టి. నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఎంఈఓ శ్రీనివాసరావు, ఏపీఎం సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అధిక వర్షాలకు పత్తి పంటలో నీటిని తొలగించాలి

**మాచవరం ,మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని కొత్తగనేషినిపాడు, పిల్లూట్ల గ్రామాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు పిడుగురాళ్ల బత్తుల శ్రీకృష్ణదేవరాయలు గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. మంతా తుఫాను సమయంలో అధిక వర్షాలకు పత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు, పత్తి చేలో వర్షపు నీటిని తొలగించాలి , వర్షాలకు పంటలు దెబ్బతినకుండా ఉండేందుకు వాడవలసిన ఎరువులు పై పాటుగా యూరియా ఎకరానికి 30 కిలోలు , ఎం ఓ పి15 కిలోలు భూమిలో వేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. రామమ్మ, సర్పంచి వన్ పొందూరి నరసింహారావు, ఇన్చార్జి సర్పంచి పి.నరేంద్ర,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆశాబి,హనుమంతు నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఇప్పటివరకు ఒక లెక్క.. ఇక నుండి నా లెక్క..!





**మొదటి పేజీ తరువాయి**

ప్రస్తుతం గుంటూరు జిల్లాలో నడుస్తున్న రేషన్ మాఫియాలో కొత్త వ్యక్తులు వచ్చిన మాట నిజం..! నువ్వు అధికారి సెలవులపై వెళ్లి వచ్చిన మాట నిజం..! వ్యాపారులతో కిందిస్థాయి ఉద్యోగులు సహచర్యం చేస్తున్న మాట నిజమే..! అలాంటప్పుడు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమం జసమేనని కొందరు రేషన్ మాఫియా నాయకులు చెప్పుకుంటుండడం విశేషం. పౌరసరఫరాల శాఖలో కఠినమైన చట్టాలు గతంలోనూ ఉన్నాయి. ఇప్పుడు మరికొన్ని చట్టాలని బలోపేతం చేస్తూ అక్రమ రేషన్ బియ్యం రవాణాను అరికట్టేందుకు కొత్త మిషన్లను, లిక్విడ్స్ ను పౌర సరఫరాల శాఖ అధికారులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చట్టాలను కూడా అనుకూలంగా మార్చుకొని తమ దైన శైలిలో అందిన కాడికి పోగు చేసుకునేందుకు కావాల్సిన పని పద్ధతులను జిల్లా పౌర సరఫరాల శాఖ లోని ప్రతి ఉద్యోగికి తెలిసి వచ్చేలా ఈ వ్యవహారాన్ని ముందుకు నడిపించాలని అధికారి అభిప్రాయంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. వారం రోజుల క్రితం వరకు సుమారు 6 నెలల పరిధిలో ఇరువురు అధికారులు ఇంచార్జ్ డిఎస్ఓ లుగా పని చేసినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ఏమాత్రం సహకరించలేదన్నది వాస్తవం. పట్టుమని పది కేసులు కూడా నమోదు చేయలేదన్నది వాస్తవం. ఇదేంటని ప్రశ్నించిన జిల్లా అధికా రులకు పొలిటికల్ ఇబ్బందులు ఉన్నాయి. అర్థం చేసుకొని పరి స్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలి అని హితబోధ చేసినట్లుగా తెలు స్తోంది. కాదంటే ఇబ్బందులను కొని తెచ్చుకుంటారు ఇచ్చిన గాడికి తీసుకోవాలని కూడా సర్ది చెప్పినట్లుగా వినికిడి. ఇటువంటి అధికారులు, సిబ్బంది పని చేస్తున్నటువంటి జిల్లా పౌర సరఫరాల శాఖ ప్రక్షాళనకు గుంటూరు జిల్లాకు కొత్తగా కలెక్టర్ గా వచ్చిన ఏ తమీమ్ అన్సారియా తగు చర్యలు చేపట్టే అవకాశం ఉందని జిల్లా కలెక్టరేట్ వర్గాలు తెలియజేస్తున్నాయి.

### అధికారుల తీరు మారేనా..?

ఇప్పటికైనా అవినీతి అధికారులు తీరు మార్చుకుంటారో లేక ప్రభుత్వ నిబంధనలను పక్కాగా అమలు చేసి చిత్తశుద్ధితో ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి మంచి పేరు తెచ్చుకుంటారో వేచి చూడాల్సి ఉంది. జిల్లా అధికారులకు కిందిస్థాయి సిబ్బంది సహకరిస్తారా లేక పోస్టింగ్ ఇచ్చిన ప్రజాప్రతినిధులకు సలాం లో కొడుతూ చెప్పినట్లు వింటారా.? లేక రేషన్ మాఫియా నాయకులు చేసే వ్యాపారాలకు రూట్ క్లియర్‌ఆఫీసర్లుగానే కొనసాగుతారా అనేది భవిష్యత్తే నిర్ణయించాల్సి ఉంది.







### ఐరన్ స్పాట్ టెస్ట్ కిట్లకు పని చెప్పేనా...?

రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే చౌక బియ్యాన్ని.. అక్రమార్కులు నల్లబజారుకు తరలించి భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారన్నది ఎవరూ కాదనలేని సత్యం. గత ప్రభుత్వంలో ఈ వ్యవహారం కాస్తో కూస్తో చాటుమాటుగా జరిగేది. కూటం ప్రభుత్వం లో ఈ వ్యవహారాన్ని ప్రజా ప్రతినిధులు నియోజకవర్గానికి ఇంత అని వ్యాపారాలు కూడా టార్గెట్ ఇచ్చి ప్రతినెలా మామూలు పుచ్చుకుంటున్నారు. దీంతో అక్రమ రేషన్ బియ్యం రవాణా వ్యాపారం కాస్తా అధికారికంగానే నిర్వహిస్తున్నట్లుగా చెప్పకనే చెప్పాల్సి వస్తుంది. గతంలో ఈ బియ్యం నిల్వలు పట్టుబడినా.. అక్కడికక్కడే వాటిని నిర్ధారించే పరిస్థితి లేదు. కానీ, ఇక నుంచి లెక్కవేరేలా ఉండనుంది. నల్లబజారులో పేదల బియ్యాన్ని స్పాట్లోనే 'రెడ్'హ్యాండెడ్గా పట్టుకోవచ్చు. ఇష్టం లేకపోతే వదిలేయనూ వచ్చు. జిల్లా అధికారి పట్టుకోవాలని నిర్ణయం తీసుకుంటే అందుకు కింది స్థాయి అధికారులు కూడా చిత్త శుద్ధితో సహకరిస్తే ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్(ఎస్ఆర్ కె) ఐర న్ స్పాట్ టెస్ట్ కిట్లకూ పని పడుతుంది. ఇప్పటికే ప్రభుత్వ పరంగా అన్ని జిల్లాలకు ఈ మిషన్లను పంపిణీ చేసేమని చెప్తున్నప్పటికీ జిల్లా అధికారులు మాత్రం వచ్చాయా లేదా..? వస్తే ఎన్ని వచ్చాయి.. అనే విషయాన్ని గోప్యంగానే ఉంచుతున్నారు. వీటి ద్వారా రేషన్ బియ్యాన్ని నిర్ధారించడమే కాకుండా ఘటనా స్థలంలోనే రేషన్ బియ్యం అక్రమ రవాణా పై కేసు నమోదు చేసిన ప్రభుత్వం అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు అధికారాలను కల్పించింది. గతంలో ఇక్కట్లు కాకినాడ పోర్టులో మాత్రమే ఉండేవి ఇప్పుడు నియోజకవర్గ స్థాయిలకు ఈ కిట్లను అందజేసే కార్యక్రమానికి ప్రభుత్వం స్వీకారం చెప్పింది.

# నెగ్గిన.. అవిశ్వాసం..!



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: రాజకీయాల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం. ఈ అధికారం కోసం ఇక్కడ సమస్తము సాధ్యమే. మరో 11 నెలల ఎంపీపీ పీఠం కోసం పార్టీ మారిన వారు, వైయస్సార్సీపీలో ఉన్న ఎంపీటీసీలు, అందరూ కలిసి తమ వైసిపి ఎంపీపీ నే అవిశ్వాసంతో దించి మరొకరికి పట్టం కట్టబోతున్న ... పరిస్థితి ఇది.

## అవిశ్వాసానికి మద్దతుగా 8 మంది సభ్యులు

ఈ నెల 23న జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులెవ్వరూ హాజరుకాలేదు. అదే రోజు అందరూ అధికారపార్టీ నియోజకవర్గ నేతను కలిసి హైదరాబాద్‌లో క్యాంపునకు వెళ్లినట్లు సమాచారం. 8 మంది సభ్యులు క్యాంపు నుండి నేరుగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరై అవిశ్వాసానికి తాము అంగీకరిస్తున్నట్లు సంతకాలు చేశారు. దీంతో ముప్పాళ్ళ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం సునాయాసంగా నెగ్గింది.అయితే మండలంలో 12 మంది ఎంపీటీసీలలో... ఒకరు ఇటీవల మరణించడంతో ఆస్థానం ఖాళీగా ఉంది. దీనిని బట్టి చూస్తే అవిశ్వాస తీర్మానం పత్రంపై 8 మంది సభ్యులు సంతకాలు ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. మిగిలిన ప్రక్రియ మొత్తం ఈ నెల చివరిలోగా పూర్తి చేసి, వచ్చే నెలలో అధ్యక్ష పీఠంను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకునేలా వ్యూహరచన చేస్తున్నారు. అధికార పార్టీ తరపున ఈ స్థానాన్ని ఆశిస్తున్న వారిలో ప్రముఖ న్యాయవాది,రుద్రవరం ఎంపీటీసీ సభ్యులు కళ్ళం వీర భాస్కర్ రెడ్డి ఉన్నట్లు చెబుతున్నారు.

## పీఠాన్ని కాపాడుకొనేందుకు కనీస ప్రయత్నం చేయని వైకాపా..?!

మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన వైకాపా..ఎంపీపీ పీఠాన్ని కాపాడుకోవటానికి కనీస ప్రయత్నాలు కూడా చేయకపోవడం గమనార్హం. వైకాపా మాత్రం తమకు అనుకూలంగా ఓటు వేస్తే ఒక్కొక్క సభ్యునికి 4 నుంచి 5 లక్షల రూపాయలు వరకు ముట్ట చెబుతామని నాయకులు బేరాలు మొదలు పెట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అవిశ్వాసం పై నోటీసు ఇచ్చిన సభ్యుల్లో ఏ ఒక్కరు తప్పుకున్న అవిశ్వాసం వీగి పోతుందని వైకాపా వారు విశ్వసించినప్పటికీ ఆ మాత్రం కూడా ప్రయత్నాలు జరిగినట్లు కనిపించలేదు. సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా బాధ్యులు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి రంగంలోకి దిగి ఎంపీటీసీలతో నేరుగా ఫోన్లో మాట్లాడుతున్నారని చెప్పుకున్న



## నెగ్గిన ...అవిశ్వాసం తీర్మానం

ముప్పాళ్ళ మండల ఎంపీపీ పై జరిగిన అవిశ్వాసం తీర్మానం నెగ్గింది. ఎంపీపీ మారూరి పద్మ (వైకాపా)పై అవిశ్వాస తీర్మానానికి 8 మంది సభ్యులు ఏక పక్షంగా మద్దతు పలికారు. దీంతో ఎంపీపీ మారూరి పద్మ విశ్వాసం కోల్పోయారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో గోళ్లపాడు, తొండపి సభ్యులు గైర్హాజరయ్యారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 7వ తేదీన ఎంపీటీసీ సభ్యులు సత్తెనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డిని కలిసి అవిశ్వాసంపై నోటీసును అందజేశారు. ఇందుకోసం అధికారులు అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత మంది ఎంపిటిసిలు అధికార పార్టీలో చేరారు. ఎంపిపి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కూటమి నేతలు సిద్ధపడిన సందర్భంలో పార్టీకి చెందిన ఎంపిటిసిలు సభ్యులు,నాయకులు ఎంపీపీ పై అవిశ్వాసానికి ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరుతూ ఎంపీటీసీ సభ్యులు కళ్లం వీరభాస్కర్ రెడ్డి (బొల్లవరం- రుద్రవరం) కళ్లం సరోజిని, సిరిగిరి రామారావు (దమ్మాలపాడు 1,2), బత్తుల విజయలక్ష్మి (ఇరుకుపాలెం), సిరిగిరి చిన్న రాయన్న (ముప్పాళ్ళ ) మనికే ఏసమ్మ ( నార్నెపాడు),మలిరెడ్డి అనూష (లంకెలకురపాడు), గోగుల అంజిబాబు (మాదల-1)లు ఆర్డీవోకు సభ్యులు సంతకాలు చేసి నోటీస్ అందజేశారు.

వైసీపీ శ్రేణులు అవిశ్వాసం సమావేశ పరిసరాల్లో కనిపించక పోవడం చర్చనీయాంశంగా మారింది.అవిశ్వాస తీర్మానం సమావేశం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందో బస్తు ఏర్పాటు చేశారు. సమావేశం ప్రశాంతంగా ముగియటంతో అధికారులు పోలీసులు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

మాచవరం, మేజర్ న్యూస్: మండలంలోని వేమవరం గ్రామం ఎస్సీ కాలనీలో రెంట పాల నవీన్ (19) రంగులు వేసే పని చేస్తూ జీవిస్తున్నారు. మంగళవారం పెయింట్ పనికి వెళ్లాడు. పెయింట్ పని చేయుటకు కావలసిన వస్తువులను ఏర్పాటు చేసుకున్నాడు. ఆ సమయంలో కరెంటు వైర్ తెగి ఉన్నది గమనించుకోకుండా ఉండటం వలన కరెంట్ షాక్ వలన రెంటపాళ్ళ నవీన్ యువకుడు ప్రమాదశాస్తు మృతి చెందారు. ఎస్సీ కాలనీ యువకుడు మృతి చెందటంతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు విషాద ఛాయలు లో సంతరించుకుంది.

## కాలనీవాసులకు తగు సూచనలు



గురజాలమేజర్ న్యూస్: గురజాల పట్టణంలోని మొంతా తుఫాను కారణంగా పలు కాలనీలను మున్సిపల్ కమిషనర్ శ్రీమన్నారాయణతో పాటు ఎమ్మార్వో దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు తగు సూచనలు తెలిపారు. మొంతా తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంతాలు ఉన్నాయో గురజాల నుండి మాడుగుల పోయే రూట్ లో బ్రిడ్జిని సందర్శించి పూడిక లేకుండా ఎక్కువ వాటర్ వచ్చినా కూడా ఇబ్బంది లేకుండా నీటిని పంపే కార్యక్రమం చేపట్టాలని తెలియజేశారు, తదుపరి గురజాల పట్టణంలో నీ వెంకట్రావు కాలనీలోని దండి వాగు ను పరిశీలించి వాగు తెగకుండా తగు భద్రతా చర్యలను చేపట్టి అధికారులను అప్రమత్తం చేశారు మరియు ప్రజలకు కూడా అత్యవసర పరిస్థితుల్లోనే బయటికి రావాల్సిందిగా తెలియపరిచారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ సంజన సింహా

దుగ్గిరాల, మేజర్ న్యూస్: దుగ్గిరాల మండలంలోని ఈమని గ్రామం లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని మంగళవారం తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ పరిశీలించారు. కేంద్రంలోని ప్రజలను వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు .కేంద్రంలో ఉన్న ప్రజలకు అవసరమైన మందులు ఏర్పాట్లు తో పాటు పిల్లలకు బిస్కెట్లు పలు వసతులను ఏర్పాటు చేశారు .దుగ్గిరాల మండలంలో 35.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో గ్రామం లోని అక్కడక్కడ రోడ్లపై నీరు నిలిచి ప్రజ లు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .తుఫాను నేపథ్యంలో మండలంలో నాలుగు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల్లో నుండి ప్రజలను సురక్షితంగా నివసించేందుకు పునరావాసకేంద్రాలకు తరలించారు. మండల ప్రత్యేక అధికారి టి.నరసింహారెడ్డి తో పాటు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఎమ్మార్వో ఐ. సునీత, ఎస్ ఐ ఎస్. వెంకట రవి పర్యటిస్తూ ప్రజలకు తుఫాన్పై అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఐ.సునీత, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, ఎంఈఓ ఆర్. విజయబాబు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, అంగన్వాడి సూపర్వైజర్ ఎస్. భవాని ,వైద్యులు రహిమున్నీసా, దేశం పార్టీ నాయకులు అంచే మారుతి వరప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మండల వ్యాప్తంగా భారీ వర్షాలు, నేలకూలిన చెట్లు



పెదకాకాని మేజర్ న్యూస్ : మొంథా తుపాను ప్రభావంతో మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముంథా తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రభుత్వం అప్రమత్తం ప్రకటించిన నేపథ్యంలో పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని మండలంలోని అధికారులను కూడా అప్రమత్తమయ్యారు స్థానిక ఎమ్మార్వో ఎండిఓలు ఇరిగేషన్, డ్రైనేజ్, విద్యుత్ మరియు అగ్రికల్చర్ అధికారులు ఎలాంటి విపత్కర పరిస్థితులు అయినా ఎదుర్కోవటానికి సిద్ధమయ్యారు సాధ్యమైనంతవరకు పంట నష్టం జరగకుండా నీటిపారుదల సౌకర్యాలు ఏర్పాటు చేశారు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేశారు ప్రతి గ్రామంలోనూ పంచాయతీ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ లు అలాగే మండల హెడ్ క్వార్టర్స్ తాసిల్దార్ కార్యాలయం నందు కామెండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు మండల పరిధిలో నాలుగు పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు పర్యవేక్షించారు పునరావాస కేంద్రాలకు తరలించిన శివారు గ్రామాలలోని ముంపు ప్రాంత ప్రజలకు తగిన భోజన వసతి ఏర్పాట్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన వైద్య సదుపాయాలు కూడా అందే విధంగా చూస్తున్నారు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిస్థితులను గమనించి ఎప్పటికప్పుడు ప్రస్తుత పరిస్థితులను ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు. అలాగే కాలవులకు గండ్లు పడే ప్రదేశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీరు పొలాల్లోకి రాకుండా తగు పటిష్టమైన చర్యలు తీసుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నారు మండలంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు పెదకాకాని మండలంలో తెల్లవారుజాము నుంచి మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వర్షం కారణంగా ప్రయాణికులు, వాహనదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెదకాకాని ఎంపీడీఓ శ్రీనివాసరావు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసరమైతే 9553143324, 93985 058605 నంబర్లను సంప్రదించాలని కోరారు. సహాయక చర్యల కోసం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మొంథా' తుఫాన్ ప్రభావంతో పల్లాలమ్మ చెరువు భారీగా నిండిపోవడంతో సుందరయ్య కాలనీ మునిగే ప్రమాదం ఏర్పడింది. దీనిని గమనించిన ఉప సర్పంచ్ మురళీకృష్ణ, అధికారులు వెంటనే స్పందించి, ప్రొక్లెయిన్ సహాయంతో కాలువలను శుభ్రపరిచి నీటిని బయటకు తరలించే ఏర్పాట్లు చేశారు. ప్రజల భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఉప సర్పంచ్ మురళి తెలిపారు.

తోకల మనోజ్ S/O రాజా వర్ధన రావు అనే నేను నాగార్జున సాగర్ నుండి మాచర్ల వెళ్తుండగా 8/10/2025 న నేను ప్రయాణం చేస్తున్న బస్సు లో నా Bagను పొగట్టుకున్నాను ఆ Bagలో నా 10th మార్క్స్ మెమో మరియు Inter మార్క్స్ మెమో TC ఉన్నాయి కావున ఎవరైనా చూసినచో ఈ నెంబర్ ను సంప్రదించగలరు P.No :8309203048.

# సైక్లోన్ మొంథా ఉద్రిక్తత



మొదటి పేజీ తరువాయి

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** మొంథా తుఫాను ఆంధ్రా తీరాన్ని తాకనున్న ఈ ముఖ్యమైన సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలు (గుంటూరు, బాపట్ల, పల్నాడు) పూర్తి సన్నద్ధతలతో నిలబడ్డాయి. భారతీయ వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం కాకినాడ సమీపంలో తీరం తాకే ఈ తుఫాను తీవ్ర తుఫానుగా మారి, 90–100 కి.మీ. వేగంతో గాలులు, భారీ వర్షాలు తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా ఉండి, ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులు, బ్యారేజీలు, కాల్వల వద్ద 24 గంటల పహారాను ఏర్పాటు చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు ఎ. తమీమ్ అన్సారియా,కృతిక శుక్ల గెలవనరుల శాఖ అధికారులకు మార్గదర్శకత్వం చేశారు. ప్రత్యేక ప్రధాన సెక్రెటరీ, జోనల్ స్పెషల్ అధికారి ఆర్.పి. సిసోడియా గుంటూరులో తుఫాను సన్నద్ధతలను పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

### శ్రీశైలం ప్రాజెక్టు వద్ద భద్రత

కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం డ్యామ్, తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, మునుపటి ఇన్‌ఫ్లోల కారణంగా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంది. రాష్ట్ర జలవనరుల శాఖ ప్రకారం, డ్యామ్ వద్ద 24 గంటల ఫ్లడ్ మానిటరింగ్ బృందాలు ఏర్పాటు చేసి, వాటర్ లెవల్‌ను నిరంతరం పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం రిజర్వాయర్ లెవల్ 885 అడుగుల సమీపంలో ఉండటంతో, 12 గేట్లు ఓపెన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. డ్యామ్ సేఫ్టీ ఆడిట్‌లో గతంలో గుర్తించిన లోపాలను సరిచేసి, సెన్సార్లు, రిమోట్ మానిటరింగ్ సిస్టమ్‌లను ఆపరేట్ చేస్తున్నారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇటీవల సమీక్షల్లో, డ్యామ్ ఏరియాలో పోలీస్ బ్యాండోబస్ట్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఇసుక బ్యాగులు, ఎమర్జెన్సీ పంపులు, జనరేటర్లు సిద్ధంగా ఉంచి, డౌన్‌స్ట్రీమ్ గ్రామాల్లో అలర్ట్‌లు జారీ చేశారు.

### నాగార్జునసాగర్ డ్యామ్‌లో కఠిన భద్రతా చర్యలు

తెలంగాణ-ఆంధ్రా సరిహద్దులో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గత జులైలో 18 సంవత్సరాల తర్వాత గేట్లు ఓపెన్ చేసిన అనుభవంతో, తుఫాను సమయంలో మరింత అప్రమత్తంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ, డ్యామ్ వద్ద 26 క్రెస్ట్ గేట్లలో 14ను లిఫ్ట్ చేసేందుకు ఏర్పాట్లు చేశారు., ప్రస్తుత రిజర్వాయర్ లెవల్ 510 అడుగుల సమీపంలో నిరంతర నిఘా పెట్టారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సూచనల మేరకు, డ్యామ్ వాల్‌లో గతంలో గుర్తించిన క్రాక్‌లు, లీకేజీలను రిపేర్ చేసి, ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. డౌన్‌స్ట్రీమ్ ప్రకాశం బ్యారేజీకి ప్రభావం పడకుండా, వాటర్ రిలీజ్‌లను రెగ్యులేట్ చేస్తూ, రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు, అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఫోన్‌లలో అందుబాటులో ఉండాలని సూచించారు.

### తాగు నీటి సంఘాల పర్యవేక్షణ

సాగునీటి సంఘాల ప్రతినిధులు, వాటర్ యూజర్స్ అసోసియేషన్లు, డివిజనల్ కమిటీల సభ్యులను పర్యవేక్షణలో భాగస్వాములను చేస్తూ, రైతులకు పంటలకు రక్షణ చర్యలు తీసుకోమని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అవసరమైన యంత్రాంగాలు జేసీబీలు, ట్రాక్టర్లు, టార్చ్ లైట్లు, ఇసుక బస్తాలు, ఖాళీ సిమెంట్ బస్తాలు సిద్ధంగా ఉంచారు. విద్యుత్ కట్ అయితే పంపింగ్ స్టేషన్లకు జనరేటర్లు, బీభత్సకాలను కట్ చేయడానికి పవర్ సాస్‌లు కూడా సిద్ధం చేశారు. "మండల స్థాయి అధికారులు మొబైల్‌లపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. రిలీఫ్ క్యాంపుల్లో పాలు, బిస్కెట్లు, ఇతర అవసరాలు సిద్ధం చేయాలి" అని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. అత్యవసర సమాచారాన్ని వెంటనే విజయవాడలోని సెంట్రల్ ఫ్లడ్ మానిటరింగ్ సెల్‌కు తెలియజేయాలని ఇరిగేషన్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష సమావేశంలో, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడిన తర్వాత మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు రావచ్చని ఐఎండీ హెచ్చరించడంతో, రెడ్ అలర్ట్‌లో ఉన్న అధికారులు, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పూర్తి సన్నద్ధతలు ఉన్నాయని తెలిపారు. ఈ తుఫాను ప్రభావంతో గత తుఫానుల వల్ల భయాలు రావచ్చు కానీ, ప్రభుత్వం, శాఖల అప్రమత్తతతో ప్రజలు నిర్భయంగా ఉండవచ్చునేనిశాఖాభావం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వివరాలకు జిల్లా కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# గుంటూరు జిల్లాలో 92 కేంద్రాలు ఏర్పాటు





**గుంటూరు మేజర్ న్యూస్:** మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా యంత్రాంగం 92 పునరావాస కేంద్రాలను ఇప్పటి వరకు ఏర్పాటు చేసింది. ఇందులో మధ్యాహ్నం రెండు గంటల నాటికి 5,983 మందిని తరలించడం జరిగింది. ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఊహిస్తే.. అచ్చట నుండి తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించండి అంటూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం రాత్రి అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయని, ఈ తరుణంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. పిడుగులు పడే అవకాశం ఉండటంతో బహిరంగ ప్రదేశాల్లో, నీటి వనరులు వద్ద, శిథిల భవనాలు వద్ద ప్రజలు ఉండవద్దని పిలుపునిచ్చారు. అత్యవసరమైతే మినహా బయటకు రావద్దని కోరడం జరిగింది. ఈ మేరకు అధికారులు మరింత అప్రమత్తమై మంగళవారం ఉదయం నాటికి పునరావాస కేంద్రాలకు తరలించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకూడదని జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉంది. మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అచ్చట పరిస్థితులను పూర్తి పర్యవేక్షణ చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదాలకు, సంఘటనలకు తావు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నారు. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు వెంటనే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతోంది. పునరావాస కేంద్రాలలో ఆహార పానీయాలు, వసతులను ఏర్పాటు చేశారు. దుప్పట్లను పలుచోట్ల పంపిణీ చేయడం జరిగింది. ఇది ఇలా ఉండగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు విద్యుత్తు అంతరాయం కలిగినప్పటికీ తాగునీటి సరఫరా అంతరాయం కలుగకుండా ఉండుటకు జనరేటర్ ను సిద్ధం చేసింది. రహదారులు భవనాలు శాఖ పవర్ సాస్ లను సిద్ధం చేసింది. తుఫానుకు రహదారులపై చెట్లు కూలిపోతే తక్షణం తొలగించుటకు సిద్ధంగా ఉంది. వివిధ శాఖలు తమ పరిధిలో అన్ని చర్యలతో సిద్ధంగా ఉన్నాయి.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పునరావాస కేంద్రాల పరిశీలించిన ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ తీవ్రత ప్రభావం నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. మంగళవారం గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపేట, పాత గుంటూరు, లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలను ఆయన పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 అందుబాటులో ఉందన్నారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. తుఫాన్ తీవ్రత మంగళవారం సాయంత్రం నుంచి ఎక్కువ కానుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారని చెప్పారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. మూడు రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. ఏదైనా సమాచారం, సహాయం కొరకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8688831568 లేదా 112 లకు సంప్రదించాలని డీఎస్పీ అజీజ్ కోరారు.

# తుఫాను కారణంగా రైతులకు సలహాలు, సూచనల కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏవో సంధ్యారాణి..

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలు మేరకు పిడుగురాళ్ల మండలంలోని వీరాపురం మరియు ఇతర గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి సంధ్యారాణి పర్యటించారు. రైతు సేవా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది అందరూ కూడా రైతులకు అందుబాటులో ఉంటూ తుఫాను రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ క్రమంలో ఏవో సంధ్యారాణి మాట్లాడుతూ.. రైతులందరూ తుఫాన్ గురించి అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పంట కోతలు నిర్వహించవద్దని, తుఫాను ప్రభావాన్ని బట్టి పంటచేలలో కాలువలు తీసి నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని, తెగులు నివారణ కొరకు నీటిని తొలగించి ఎకరానికి ప్రోపికొనజోల్ 25 ఈసీ 200 మిల్లీలీటర్లు లేదా హెక్సా కొనజోల్ 5 ఎస్ సి 400 మిల్లీమీటర్లు చొప్పున పిచికారి చేయాలని ఫలితంగా గింజ రంగు మారకుండా, పొడ తెగులు, మానిపండు తెగులు రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఆలస్యంగా నాటు వేసిన ప్రాంతాల్లో పొలంలో నీరు తగ్గిన వెంటనే పైపాటుగా ఎకరానికి 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పంట ఎదుగుదల కోసం చల్లాలి.ఒకవేళ్ల వరి పంట పడిపోయినట్లయితే వాటిని నిలబెట్టి కట్టాలి, ఇప్పటికే ఎవరన్నా పంట కోసినట్లయితే 5% శాతం ఉప్పు ద్రావణాన్ని కోసిన పనలపై పిచికారి చేయాలి.

### కంది పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు

కంది పంటలో వర్షపు నీటిని తొలగించి 19:19:19 లేదా పొటాషియం నైట్రేట్ ను 1% శాతం పై పాటుగా పిచికారి చేయాలి. అక్కడక్కడ ఎండు తెగులు కనిపిస్తే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటి కలిపి మొక్క మొదళ్లలో పోయాలి, మారుకా మచ్చల పురుగు గమనించినట్లయితే పైరు పూత దశలో క్లోర్ పైరిఫాస్ 20 ఈసీ 2.5 మిల్లీలీటరు లేదా నోవాల్యూరాన్ 10 ఈసి 1 మిల్లీలీటరు, పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు స్పైనోశాడ్ 45 ఎస్ సి 0.3 మిల్లీలీటర్ల నీటిని కలిపి పై పాటుగా పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



# బీసీ విద్యార్థులకు శాశ్వత వసతి గృహాలు నిర్మిస్తాం

- హాస్టల్ వార్డెన్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి
- బీసీ, ఆర్థికంగా వెనుకబడిన, చేనేత, జౌళి శాఖామాత్యులు సవిత
- విద్యాభివృద్ధికి కూటమి ప్రత్యేక దృష్టి
- ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు
- వసతి గృహాన్ని పరిశీలించడానికి రావడం అభినందనయం
- శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఏమ్మా ఎలా ఉన్నారు? బాగా చదువుకుంటున్నారా? ఆహారం వేడిగా ,రుచిగా వండి పెడుతున్నారా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆప్యాయంగా విద్యార్థులను పలకరించి, ప్రశ్నించి, పరామర్శించారు.. బీసీ సంక్షేమ శాఖ, వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు ఎస్ సవిత. మంగళవారం ముప్పాళ్ళ మండలంలోని మాదల గ్రామంలోని జ్యోతిబా పూలే బిసి బాలికల వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు. మంత్రితో పాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె హాస్టల్ లో వంటగదిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలన్నారు.విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు తక్షణమే వైద్యం అందించాలని ఆదేశించారు. మాదల, రాజుపాలెంలోని పాఠశాల, వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని ఆమె వివరించారు . శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆహ్వానం మేరకే నియోజకవర్గంలోని వసతి గృహాలను పరిశీలిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

**పేదల విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి**

కూటమి ప్రభుత్వం పేద వర్గాల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వసతి గృహాన్ని పరిశీలించడానికి తుఫాను సమయంలోను మంత్రి రావడం అభినందనయమన్నారు.ప్రస్తుతం నెలకొన్న వాతావరణ దృష్ట్యా బీసీ బాలుర వసతి గృహంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహ నిర్మించేందుకు హామీ ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో నాయకులు దరువూరి నాగేశ్వరరావు, తహసిల్దార్ నగేష్ ,ఎంపీడీవో రత్నం, పలు శాఖల అధికారులు, వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలకు ఆంక్షలు విధించిన సిఐ వెంకట్రావు



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా లో గురజాల నియోజకవర్గ పరిధి పిడుగురాళ్ళ పోలీస్ వారు హెచ్చరికలు జారీచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ యొక్క సూచనల మేరకు మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రతరం దాల్చుతున్న తరుణంలో జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలకు ఆంక్షలు విధించినట్లు పట్టణ సి.ఐ వెంకట్రావు తెలిపారు. రాత్రి ఏడు గంటల నుండి వాహనాలను సురక్షిత ప్రదేశాలలో నిలిపి జాగ్రత్తలు వహించాలన్నారు. అత్యవసర ప్రయాణాలకే ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా పట్టణ ప్రజలు అత్యవసర సందర్భంలోనే బయటికి రావాలని పట్టణ సి.ఐ వెంకట్రావు మీడియా ముఖంగా తెలియజేశారు.

## నగరంపాలెం సీఐగా వై సత్యనారాయణ



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నగరంపాలెం సీఐగా వై సత్యనా రాయణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్చార్జి సీఐ గా పని చేసిన కిషోర్ ను సిసిఎస్ కు బదిలీ అయ్యారు. సత్యనారాయణ 2009 బ్యాచ్ ఎస్సైగా పట్టాభిపురం, అరండల్ పేట, పెదకాకాని, తాడికొండ, మంగళగిరి, నల్లపాడు ప్రాంతాల్లో పనిచేశారు. శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## ఆర్ సి డి ఎస్ జిల్లా అధ్యక్షునిగా మైలాపూర్ రాజేష్ రెడ్డి



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఆర్ సి డి ఎస్ అధ్యక్షునిగా మైలాపూర్ రాజేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ రెడ్లు ఎల్లప్పుడూ ధైర్యం, ఐక్యత, సేవా స్ఫూర్తికి ప్రతీకలని ఈ నేలలో పుట్టిన రెడ్లు సమాజ అభ్యున్నతికి, సహోదరుల సంక్షేమానికి అంకితమై ముందుకు సాగుతారన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నన్ను విశ్వసించి, ఈ బాధ్యతను నాకు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,నేషనల్ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి రెడ్డికి చేతోడు వాదోడుగా నిలుస్తానని, ఎవరికైనా అవసరం ఉన్నా నేను ముందుంటానని అనే నా సంకల్పం నిజమైన సేవా మనసుకు ప్రతిబింబమన్నారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కమిటీ తరపున నా నియామకానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నా నాయకత్వంలో గుంటూరు జిల్లా రెడ్లు మరింత ఐక్యంగా, శక్తివంతంగా,అభివృద్ధి దిశగా ముందుకు సాగుతారని విశ్వసిస్తున్నానని తెలిపారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** మొంథా' తుఫాన్ వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధులను, అధికారులను శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం నరసరావుపేట రోడ్ లోని కల్వర్టు, మాచర్ల రోడ్డులోని కల్వర్టు ల వద్ద పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ. తుఫాను ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ,ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలనీ ఆదేశించారు. పునరావసర శిబిరాలు సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించా లన్నారు. ఆయనతోపాటు నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ హెచ్చరికలతో ముందస్తు చర్యలు

**నకరికల్లు మేజర్ న్యూస్ :** నేపథ్యంలో యుత జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు ముందస్తు చర్యల భాగంగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించాలని డిప్యూటీ ఎంపీడీవో కే వి శివప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు ఈ సందర్భంగా హైవే పక్కన సర్వీసు రోడ్ లో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి తక్షణ చర్యలు లో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందిచే చర్యలు చేపట్టటం జరిగిందన్నారు రోడ్డు వెంట అనాధరైస్డ్ బోర్డులను తొలగించాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బందితో ఏర్పాటు చేసిన టీమ్ లను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండలంలోని సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

## ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మెంథా తుఫాను తీవ్ర రూపం దాలుస్తున్న నేపథ్యంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల అధికారులతో, కూటమి నాయకులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పిడుగురాళ్ల పట్టణం మున్సిపల్ పరిధిలోని శివారు ప్రాంతాలైన యరపతినేని నగర్, రిక్షా కాలనీ, జంగాల కాలనీ, రజక కాలనీ, పిల్లల గడ్డ, పాటి గుంతల, సుందరయ్య కాలనీలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము అని ఆయన తెలిపారు.

## అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం వలన ఏర్పడిన సమస్యలను అధిగమించేందుకు అధికారులు అందరూ సహకరించాలని శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కోరారు.ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది,విద్యుత్ సిబ్బంది అందరూ ప్రజలకు సహకరించేందుకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. తుఫాను వలన రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అధికారులు ప్రతి గ్రామంలో ముందస్తు చర్యలుగా అందుబాటులో ఉండి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. గ్రామస్థాయి నాయకులు అధికారులకు సహకరించి తుఫాను ప్రభావం నుండి ప్రజలను కాపాడుటకు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు.

## బీసీ బాలుర గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థునుల సమస్య ల పై బీసీ మంత్రి వర్యులు ఎస్ .సబిత నియోజకవర్గ బీసీ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ముప్పాల మండలంలోని మాదల బిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో పర్యటన అనంతరం మంత్రికి బి సంఘాలతో వింత పత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని,ప్రతి తరగతికి రెండు సెక్షన్లు ఉండేలా చూడాలని,అలాగే బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్పు చేయాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థునీలకు సరిపడా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. సత్తెనపల్లి పట్టణంలో నూతనంగా బాలుర గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలనీ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ%శీ% నియోజకవర్గ అధ్యక్షుడు గుంజి విజయ్ కుమార్, నియోజకవర్గ బీసీ సంఘం వైస్ ప్రెసిడెంట్ చామర్తి చిన్న,బీసీ సంఘాల నాయకులు కుమ్మరి దస్తగిరి, పిక్కిలి శివ, చావల వెంకటేశ్వర్లు, గుంటూరు గోవింద్, రత్తయ్య,లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తుఫాన్ దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా పునరావాస కేంద్రాల గురించి ప్రజలకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ విపత్కర సమయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలందించాలని కోరారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మొంథా తుఫాను ప్రభావం పై ముందస్తు చర్యలు, ప్రజలకు కల్పించవలసిన పునరావాస కేంద్రాలు, వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితులపై నోడల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ, తహసీల్దార్, ట్రాఫిక్ పోలీసులు తదితర శాఖాధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో సంభాషించడం జరిగింది తుఫాను ప్రభావాన్ని తగ్గించేందుకు మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఫైర్, విద్యుత్ శాఖలతో సమన్వయం కలిగి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు ప్రజల భద్రత కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, అలాగే ఎన్డీయే కూటమి నేతలు కూడా ప్రజలకు సహాయం అందించేందుకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కోరినారు భారీ వర్షాల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణను బలోపేతం చేయాలని, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు మరియు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎలక్ట్రికల్ సిబ్బందికి చెప్పడం జరిగింది నియోజకవర్గంలోని అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని నరసరావుపేట శాసనసభ్యులు తెలియజేయడం చేయడం జరిగింది.

# అప్రమత్తతతో సహాయక చర్యలపై దృష్టి సారించండి

## టెలికాన్ఫిరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో.. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి మట్టం పై అప్రమత్తంగా ఉంటూ.. సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికా రులను ఆదేశించారు. మొంథా తుఫాను వర్షాల పరిస్థితులను ఎదుర్కొనే సహాయక చర్యలు, సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ అధికారులతో మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముంద స్తు చర్యలు, అత్యవసర సహాయక చర్యలపై తగు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భారీవర్షాల కారణంగా జిల్లాలో అన్ని నదులు, రిజర్వాయర్లలో వరదనీరు పెరిగే అవకాశాలు ఉండడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం అన్ని ప్రాజెక్టులకు అధికంగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అక్కడి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, చెరువులకు గండ్లు పడకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా రిజర్వాయర్లు, చెరువులు, నదీ తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పరిస్థితులను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన సహాయక చర్యలను సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల గుర్తించటం జరిగింది, ముందస్తుగా వైద్య సహాయక శిబిరాలను, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని, బాలింతలు,గర్భిణీలను సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచి ప్రత్యేక సంరక్షణ అందివ్వాలన్నారు. అన్ని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో.. పారిశుధ్యం లోపించకుండా.. చర్యలు తీసుకోవాలన్నారు.తాగునీరు కలుషితం కాకుండా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో.. అంటూ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజారోగ్య భద్రతపై దృష్టి సారించాలన్నారు. గ్రామ, సచివాలయ కార్యదర్శులు సహాయక చర్యలను సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాఅలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా చర్యలు చేయపట్టాలన్నారు.పోలీసు, రెవెన్యూ, ఫైర్, విపత్తుల నిర్వహణ, రెస్క్యు టీమ్ సిబ్బంది సమన్వయం తో.. ముందుకెళ్లాలన్నారు. ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టుల్లో నీటిమట్టంపై సమాచారం అందివ్వాలన్నారు. తెప్పలు, గాలి ట్యూబులు, మరబోట్లు లాంటి విపత్తు నిర్వహణ సహక ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. తుఫాను ప్రభావం కారణంగా... అధికంగా గాలులు వేయటం ద్వారా చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయే అవకాశాలు ఉన్నాయని.. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అధిక వర్షాలు కురవడం వలనరిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు.. ఉప్పొంగే అవకాశాలు ఉన్నందున.. పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు సంబందిత సిబ్బందితో 24 గంటలు సిద్ధంగా ఉండాలన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా అధికారుల పర్యటన

## తుఫాన్ కు అప్రమత్తంగా ఉండాలి





### ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలి
### జేసి అశుతోష్ శ్రీవాస్తవ పిలుపు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటించారు. మంగళగిరి పట్టణంలోనూ, మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. పునరావాస కేంద్రాలలో పారిశుధ్యం, మంచినీరు భోజన సౌకర్యాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఉన్న పిల్లలకు పాలు అందించాలని, అల్పాహారం, భోజనం, సురక్షితమైన తాగునీరు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేసే విధంగా పర్య వేక్షణ ఉండాలని ఆదేశించారు. జిల్లా య ంత్రాంగానికి ప్రజల సహకరించి పునరా వాస కేంద్రాలకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863-2234014 ఏర్పాటు చేశామని దీంతోపాటు డివిజన్, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలియజేయవ చ్చని, అలాగే సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులపై తక్షణం స్పందించడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ కీలక పాత్ర




**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** తుఫాన్ వంటి విపత్కర పరిస్తితుల్లో ప్రజలకు అధికారులకు సమన్వయం చేయడంలో కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది షిఫ్ట వారీగా ఓర్పుతో ప్రజల నుండి అందే పిర్యాదులను స్వీకరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మరియు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మొంథా తుఫాన్ సన్నద్దతకు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేశారు. మాట్లాడుతూ, కమాండ్ కంట్రోల్ రూమ్ కి అందే పిర్యాదులను క్షేత్ర స్తాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిర్యాదు తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా పునరావాస కేంద్రాలకు వస్తున్న ప్రజల వివరాలు, జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నివేదికలను అదనపు కమిషనర్ సమీక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా అధికవర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, వర్షాల వలన ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లకు 0863-2345103 మరియు 9849908391 ఫోన్ చేయాలన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయన్నారు. గుంటూరు నగరంలో 12 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించుట జరిగిందని, సదరు ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలు పురాతన భవనాలలో ఉండవ ద్దని, పురాతన భవనాలలో ఉంటున్న ప్రజలు నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలోకి రావాలని, ఆయా కేంద్రాలలో అన్ని వస తులు ఏర్పాటు చేశామని తెలియచేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఇంచార్జ్ యస్.ఈ సుందరరామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాషా, వివిధ డివిజన్ల కర్పోరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావం వలన గుంటూరు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన 73 పునరావాస కేంద్రాలకు 805 మంది వచ్చారని, వారికి ఆహారం, త్రాగునీరు, మౌలిక వసతుల కల్పన చేస్తున్నామనీ నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు.పునరావాస కేంద్రాల్లో చిన్న పిల్లలకు ప్రత్యేకంగా బిస్కెట్స్, పాలు అందుబాటులో ఉంచాలని నోడల్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల్లో పారిశుధ్య పనుల్లో లోపం లేకుండా ప్రజారోగ్య అధికారులు శ్రద్ధ తీసుకోవాలనీ, మంగళవారం సాయంత్రానికి తుఫాన్ తీవ్రత పెరగనున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఆహారం సిద్దం చేసుకోవాలని అధికారులకు సూచించారు. నగరంలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని తక్షణం పునరావాస కేంద్రాలకు తీసుకురావాలని సచివాలయ కార్యదర్శులకు ఆదేశించారు. జిఎంసి అధికారులు, సచివాలయ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నామని కమిషనర్ తెలిపారు.

# ఉద్యాన పంటల పరిశీలన



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** మెంథా తుఫాను యొక్క నేపథ్యంలో ఐ. వెంకట్రావు, జిల్లా ఉద్యాన అధికారి, పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం నందు ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం గ్రామాల పరిధి తోపాటు చిలకలూరిపేట మండలం నందు గోవిందాపురం కావూరు గ్రామాల యందు సాగులో ఉన్నటువంటి ఉద్యాన పంటలు పరిశీలన చేయడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ జి.క్రాంతి రేఖ, ఉద్యాన శాస్త్రవేత్త, లాం ఫాం, గుంటూరు మరియు డాక్టర్ బి.నాగేంద్ర రెడ్డి, కీటక శాస్త్రవేత్త, లాం ఫామ్, గుంటూరు వారు గ్రామాల యందు సాగులో ఉన్నటువంటి పసుపు, మిరప, టమాటా, బొప్పాయి పంటలను పరిశీలించడం జరిగినది. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ మెంథా తుఫాను యొక్క ప్రభావం వలన ఉద్యాన పంటల యందు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగినది.

**మిరప పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

మొదటగా మిరప తోటల యందు నీరునిలబడి ఉండకుండా బయటకు వెళ్లే మార్గాలను ఏర్పరుచుకోవాలి. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలి. మొక్కలు ఉరుకెత్తి తలలు వాల్చినట్లయితే వెంటనే తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా కలిపిన ద్రావణాన్ని వారంలో రెండుసార్లు పిచికారి చేయాలి. వడలిని మొక్కలకు లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కల్పిన ద్రావణం పిచికారి చేయాలి ఇనుప ధాతు లోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే 10 లీటర్ల నీటికి 50 గ్రాములు అన్న భేది తో పాటు ఒక నిమ్మ చెక్కరసం కలిపి పిచికారి చేయాలి. పై పాటుగా అదనంగా ఎకరానికి 50 కిలోల యూరియా 250 కిలోల వేప పిండి వేయాలి. నేల అధును వచ్చిన వెంటనే గొర్రు అంతర కృషి చేయాలి. మొక్కలు తెరుకున్న తర్వాత స్థూల పోషకాల మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 2.50 గ్రాములు లీటర్ నీటికి ఒకదాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడుసార్లు పిచికారి చేయాలి. బ్యాక్టీరియా ఆకు మచ్చ, కొయినో ఫోర వంటి తెగుళ్లు ఆశించే అవకాశం ఉంది. కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సిరైడ్ మరియు ఒక గ్రాము స్టెప్టోసైక్లీన్ కలిపిన ద్రావణం పిచికారీ చేసి వీటి వ్యాప్తిని అరికట్టాలి. మిరప పంట ముంపుకు గురై పూర్తిగా పంటకు నష్టం వాటిల్లినప్పుడు పంటను తీసివేసి ప్రత్యామ్నాయంగా వేరొక పంటను సాగు చేసుకోవాలి. **కూరగాయ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పసుపులో తీసుకోవలసిన జాగ్రత్తలు, బొప్పాయిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.** అధిక వర్షాల వలన నీరు నిలవ కుండా మురుగునీటి వసతి కల్పించాలి. అధిక వర్షాల వలన మొక్కలు పసుపు రంగులోకి మారడం మరియు కాండం కుళ్ళు వంటి లక్షణాలు ఉన్నట్లయితే రిడోమిల్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి లేదా ఎలైట్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళలో పోయాలి. కార్యక్రమంలో వై.మోహన్, షేక్.నబి రసూల్, ఉద్యాన అధికారి, నరసరావుపేట, ఆర్.శ్రీలక్ష్మి, ఉద్యాన అధికారి, చిలకలూరిపేట, గ్రామ ఉద్యాన సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# మొంథ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: శశి కుమార్



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** 'మొంథ' తుఫాను ముంచు కొస్తున్న నేపథ్యంలో, తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఏలూరు శశికుమార్ గారు విజ్ఞప్తి చేశారు. తుఫాను కారణంగా సంభవించే ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన తెలియచేసా రు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవస రమైన చర్యలు తీసుకునేందుకు. టోల్ ఫ్రీ నంబర్లకి కాల్ చేసి సహాయక చర్య లు పొందాలని. వర్షాలు కురిసే సమయంలో ఎవరూ బయటకు రావొద్దని శశి కుమార్ ప్రజలను కోరారు. అధికారులు, విపత్తు నిర్వహణ సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070 ట్రోల్ ఫ్రీ నెంబర్ 18004250101 సంప్రదించాలని సూచించారు.

# సదరం రీ అసెస్మెంట్ క్యాంప్ లు ఈ వారం రద్దు - పిడి ఝాన్సీ రాణి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలల నందు జరుగుతున్న సదరం రీ అసెస్మెంట్ కొరకు రీ అప్పీల్ చేసుకున్న వికలాంగ పింఛను దారులకు నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి ఏరియా హాస్పటల్ లలో రీ అసెస్మెంట్ నిర్వహించ బడుచున్నది. మౌంథా తుఫాన్ ప్రభావం వలన జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు ఈ వారములో 29.10.2025 నుండి 31.10.2025 వరకు జరిగే రీ అసెస్మెంట్ క్యాంపు రద్దు పరచట జరిగినది. దయచేసి పింఛనుదారులు ఎవ్వరూ హాస్పటల్ కు వెళ్లవద్దని ప్రాజెక్ట్ డైరెక్టరు, డి ఆర్.డి.ఏ పల్నాడు వారు తెలియ చేయడమైనది. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించవలసిందిగా ఆమె కోరారు.

# నేడు పాఠశాలలకు సెలవు : కలెక్టర్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈ నెల 29 తేదీ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్‌వాడీ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 29 తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనిని ఎవరైనా అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు అవకాశం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ.ఎస్.ఎస్.డి.సి), ఓంకాపీస్ (ఓఎంసీ ఏపీఐ ఈఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ఐటిఐ, డిప్లొమా విద్యా అర్హతతో 18 నుండి 30 సంవ త్సరాలు మధ్య గల పురుష అభ్యర్థులకు జర్మనీలో ఎలక్ట్రిషియన్లుగా పని చేయ డానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబరు 2వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఐటిఐ (ఎలక్ట్రి కల్ ట్రేడ్)లో 2 సంవత్సరాలు లేదా డిప్లొమా 3 సంవత్సరాలు పూర్తి చేసి, గరిష్టంగా 30 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని, కనీసం 2 సంవ త్సరాల అనుభవం ఉండాలన్నారు. ఎలక్ట్రిషియన్ గా జర్మనీలో పనిచే యాల్సి ఉంటుందని చెప్పారు. జీతం నెలకు 2,600 నుండి 2,700 యూరోలు (సు మారు రూ.2.5 నుండి 2.7 లక్షలు) ఉంటుందని, 2 సంవత్స రాలు కాంట్రాక్ట్ ఉంటుందని చెప్పారు. కాంట్రాక్ట్ ప్రకారం ఓవర్‌టైమ్, ఇతర అలవెన్సులు ఉం టాయన్నారు. యజమాని ద్వారా రిక్రూట్‌మెంట్ జరుగుతుం దని, బదిలీ ఖర్చులు చెల్లిస్తారని తెలిపారు. వసతి, రాకపోకలకు సహాయం అందుతుందని చెప్పారు. జర్మన్ భాష అవసరమని అందుకు నవంబరు నెల నుండి 12-14 వారాలు (ఏ1 మరియు ఎ2 స్థాయిలు) శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాజమండ్రిలో జరిగే అవకాశం ఉందని, రోజుకు 8 గంటలు బోధన జరుగు తుందని చెప్పారు. 3 వాయిదాలలో రూ.1,15,000/- (అప్లికేషన్ ఫీజు మరి యు శిక్షణ ఫీజుతో సహా) చెల్లించాలని, ఆహారం, వసతి అభ్యర్థి భరించాలని అన్నారు. విమాన ప్రయాణం, వీసా ఛార్జీలు అభ్యర్థి భరించాలని అన్నారు. 6 నెలల ప్రొబేషన్ తర్వాత వెయ్యి యూరోల రీయింబర్స్‌మెంట్ ఉంటుందని చె ప్పారు. పాస్‌పోర్ట్, మునుపటి కంపెనీ రిలీవింగ్ లెటర్, సంబంధిత విద్యార్హత ధృవ పత్రాలు సమర్పించాలని తెలిపారు. క్రింది తెలిపిన రిజిస్ట్రేషన్ లింక్ లో నమోదు చేసుకోవాలన్నారు. https://naipunyam.ap.gov.in/user-registration?pageRprogram-registration. వివరాలకు skillinternational@apssdc.inకు దరఖాస్తులు (సి.వి) లను సమర్పించాలన్నారు. వివరాలకు కమాండ్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. 9988853335, 8712655686, 8790118349, 8790117279 అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అధైర్యపడొద్దు.. మేమున్నాం

- ఉదయం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటన
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు అభయం
- ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని భరోసా
- పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** జోరువానలోనూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం ఉదయాన్నే వార్డుల పర్యటనకు వెళ్లారు. మొథాన్ తుపాను నేపథ్యంలో భయపడాల్సిన పని లేదని, 24/7 మీ వెంటనే ఉంటామని ప్రజలకు అభయం కలిగించారు. బొంగరాల బీడు, గడ్డిపాడు, బసవతారక రామ నగర్, మద్దిరాల కాలనీ, నెహ్రూ నగర్, రామిరెడ్డి తోట, వినోభా నగర్, ఇస్రాయెల్ పేట, జున్నుసైదా నగర్ ప్రాంతాలకు వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడారు. సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసరమైతే బయటికి రావాలని సూచించారు. కాలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు షిల్టు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. చిన్న పిల్లలను బయటికి పంపించవద్దని సూచించారు. ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని చెప్పారు. మంచినీరు కాచి తాగాలని, చెట్ల కింద ఉండకూడదని సూచించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేం ద్రాలను పరిశీలించారు. అక్కడ భోజన వసతి వంటి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బంది కి సూచించారు. విద్యుత్ వ్యవస్థపై అప్రమత్తంగా ఉండాలని, స్తంభాలు, వైర్లను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్య ంలో కూటమి ప్రభుత్వం తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.



# తుఫాన్ ప్రభావం ప్రాంతాల్లో పర్యటించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావిత ప్రాంతా ల్లో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం పర్యటించా రు. ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు రూరల్ మరి యు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ని వాగులు, రహదారులు మరియు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించినారు. పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలకు అందుతున్న వసతులపై ఆరాతీసి, అవసరమైన సదుపా యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రత్తిపాడు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, పెదనందిపాడు గ్రామంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్, కాకుమాను మండలం గరికపాడు గ్రామంలోని కమ్యూనిటీ హాల్, పొన్నూరు రూరల్ మండలం వల్లభరావు పాలెం గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలతో మాట్లాడినారు. సమస్యలు ఉంటే వెంటనే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్కడ పిల్లలకు, ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించి, పండ్లు, బ్రెడ్‌లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశా రు. రెవెన్యూ మరియు ఇతర శాఖల సమన్వయంతో లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి. ప్రమాదకర వాగులు, వంతెనలు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. వాగులు, కాలువలు ఉప్పొంగే అవకాశం ఉన్న గ్రామాల ప్రజలకు అత్యవసమైతే



తప్ప బయటకు రాకూడదని ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి. వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, లైఫ్ జాకెట్లు, రైన్ కోట్లు, తాళ్లు, టార్చ్‌లైట్లు, కమ్యూనికేషన్ పరికరాలు సిద్ధంగా ఉంచాలి. ప్రధాన వాగులు, కాలువలు, చెరువులు, వంతెనలు, నదీ పరివాహక ప్రాంతాల్లో గస్తీ బలపరచి ప్రజలను అప్రమత్తం చేయాలి. వరదలు, రహదారుల పరిస్థితిపై నిఘా కోసం డ్రోన్ సేవలు సిద్ధంగా ఉంచాలి. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినప్పుడు సంబంధిత శాఖలతో సమన్వయంతో వెంటనే తొలగించాలి. అత్యవసర పరిస్థితుల కోసం ప్రొక్లెయిన్లు, గొడ్డళ్లు, లైట్లు, బ్యాకప్ పవర్ వనరులు సిద్ధంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లాలో 813 కేసులు నమోదు

**ఈ ఆర్థిక సంవత్సరంలో బంగారు వ్యాపారులపై 18 కేసులు**
**తూనికలు కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ బి.వి.హరిప్రసాద్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లాలో 813 కేసులు నమోదు చేశామని తూనికలు కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ బి.వి.హరిప్రసాద్ తెలిపారు. మంగళవారం తప్పుడు తూకాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ద్వారా దాడులను చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అపరాధరసును ఆన్లైన్ చలానా ద్వారా ప్రభుత్వానికి జమ చేయడం జరుగుతుందని చెప్పారు. వినియోగదారుల్లో చైతన్యం కలిగించుటకు రైతు బజారు, పెట్రోల్ బంకు వంటి జన సమూహం ఉన్న ప్రాంతాల్లో సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. చట్ట ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2025 - 26 సంవత్సరంలో 438 కేసులు నమోదు చేయడం జరిగిందని, ప్యాకేజీ కమోడిటీస్ క్రింద చట్టం ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 2025-26 సంవత్సరంలో 330 కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. 2025-26 సంవత్సరంలో రూ.50.08 లక్షలను అపరాధ రుసుముగా వసూలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బంగారు దుకాణాలపై తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని, కేసులను నమోదు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బంగారు వ్యాపారంపై 18 కేసులు నమోదు చేశామని చెప్పారు. చికెన్ దుకాణాలపై 13 కేసులు, కూరగాయల దుకాణాలపై 42 కేసులు, ఇతర వ్యాపారాలపై 310 కేసులు నమోదు చేశామని అన్నారు. గరిష్ట ధర, జి.ఎస్.టి ఉల్లంఘనలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, గత ఆరు నెలల కాలంలో 40కి పైగా కేసులు నమోదు చేశామని వివరించారు. సిబ్బంది కొరత కారణంగా కొంత మంది సిబ్బంది ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. శాఖలో ప్రతి ఉద్యోగానికి తగిన విద్యార్హతలు ఉన్నవారిని మాత్రమే నియామకం చేయడం జరుగుతుందని తెలిపారు. గుంటూరు జిల్లాలో ఒక అసిస్టెంట్ కంట్రోలర్, ఇద్దరు ఇరస్పెక్టర్ ల ద్వారా చట్టమును అతిక్రమించిన వారిపై చర్యలను తీసుకోవడం నిరంతర ప్రక్రియగా పర్యవేక్షణతో వినియోగదారుల పరిరక్షణ మూల సూత్రంగా పనిచేయడం జరుగుతోందని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానంను విస్తృత స్థాయిలో వినియోగిస్తూ అవినీతికి ఆస్కారమే లేకుండా సంస్కరణలను అమలు చేస్తున్నామని చెప్పారు.

# మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తోట నరసయ్య



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అనుపాలెం సొసైటీ చైర్మన్ తోట నరసయ్య తెలిపారు. మంగళవారం రాజుపాలెం మండల కేంద్రంలో టీడీపీ సీనియర్ నేత, మండల కాపు సంఘ నాయకులు పులిబండ్ల సాంబశివరావు, మాజీ సర్పంచ్ జెట్టి కోటేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లేబాకుల బ్రహ్మయ్య లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట నరసయ్య మాట్లాడుతూ అర్థరాత్రి నుంచి ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కాలువలు, వాగులు పొంగి పార్లే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలనీ,లేకపోతే ఇంటికే పరిమితం కావాలని నరసయ్య, సాంబశివరావు, కోటేశ్వరరావు, బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా రైతులు,రైతు కూలీలు వ్యవసాయ పనులు త్వరితగతిన పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్ల పట్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలనీ సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు మండల అధికారులు, కూటమి నేతలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నారనీ తెలిపారు. సమావేశంలో చొక్కా బుల్లెబ్బాయి, తోట సుభాష్, యమర్తి వెంకట్రావు, వాసా నాగేశ్వరరావు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పు తెచ్చిన మొంతా తుఫాన్... అప్రమత్తమైన అధికార యంత్రాంగం...

- గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు...
- విపత్తుని ఎదుర్కొనేందుకు పునరావాస కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేక సిబ్బంది కేటాయింపు...
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ అధికార యంత్రాంగం...

**తెనాలి, మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న మొంతా తుఫాను రైతాంగానికి ఇటు సామాన్య ప్రజానీకానికి ముంపు తెచ్చిపెట్టింది. అకాల వర్షాలతో గత కొన్ని రోజులుగా అల్లాడిపోతున్న రైతులకు ఈ తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షం మరింత ఇబ్బందికరంగా మారింది. వరి పైరు చిరు పోట్ట దశలో ఉంది. పంట పొలాలు ఎక్కడ నేల వాలిపోతాయా అన్న భయాందోళనలో రైతులు ఉన్నారు. తెనాలి మండల పరిసర ప్రాంత గ్రామాల్లో ముందస్తుగా పంట వేసిన



పొలాలలో వరి పైరు ఇప్పటికే కొంతమేర నేల వాలిపోయింది. తుఫాను ఎక్కడ ముంచుకొస్తుందన్న భయాందోళనలో ప్రజలు ఉండగా మరో ప్రక్క కూరగాయల దుకాణదారులు వ్యాపారులు వర్షం వంకతో ఒక్కసారిగా ధరలు పెంచేశారు. నిన్నటి వరకు రూ. 20, 30 ఉన్న కూరగాయ ధరలు ఒకసారిగా రూ. 100 చేరాయి. ప్రజలు వర్షంలోనే రైతు బజార్ల వద్ద కూరగాయలు దుకాణాల వద్ద కిక్కిరిసిపోతున్నారు. తుఫాను తీవ్ర రూపం దాల్చితే ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అంతకు తగిన ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ రామా అప్పల నాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ఏసుబాబు ఏసీపి శ్రీమన్నారాయణ తదితర బృందం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పర్యటించారు. మున్సిపల్ చైర్మన్ రాధిక



రమేష్ అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి సమీక్షించారు. లోతట్టు ప్రాంతాలైన పూలే కాలనీ, ఎన్డీ కాలనీ, వైవిఆర్ కాలనీ, లంక దిబ్బ, బీసీ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ తదితర ప్రాంతాల గుర్తించి ఆయా ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. రక్షిత మంచినీటి సరఫరాకు విద్యుత్ సరఫరా వల్ల అంతరాయం ఏర్పడితే జనరేటర్ ద్వారా పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఈదురు గాలులు, వర్షానికి విద్యుత్తులో అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అందుకోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు విద్యుత్తు శాఖ అధికారులు చెప్పారు. పగలంతా చెదురు ముదురుగా వర్షం పడినప్పటికీ సాయంకాలనికి ఈదురు గాలులు ప్రారంభ కావడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో తమ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పట్నంలో పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా సానిటేషన్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు ఆయన చెప్పారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కాలనీలు పరిసర ప్రాంతాలలో ఇళ్లల్లోకి నీరు వచ్చిన చెట్లు పడిపోవడం విద్యుత్ స్తంభాలు పడిపోవడం వంటి జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 18004256468, 9849981611 కు లేదా మున్సిపల్ సిబ్బందికి తెలియచేయాలని ఆయన కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు ఆయన చెప్పారు.

# జనసేన కార్యకర్త మోడేపల్లి సంతోష్ కుటుంబాన్ని ఆదుకున్న జనసేన నాయకులు, బత్తుల బాబురావు

## అనారోగ్యంతో బాధపడుతున్న మోడేపల్లి సంతోష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో, జనసేన పార్టీ కార్యకర్త మోడేపల్లి సంతోష్ ఇటీవల అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని, పట్టణ జనసేన నాయకులు, ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు మంగళవారం రోజు సంతోష్ కుటుంబా న్ని పరామర్శించి, వారికి 5000 రూపాయలు నగదు పండ్లు, కాయలు, మరియు ఆరోగ్య రీత్యా మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు న్యాయవాది బత్తుల బాబురావు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను అనుసరించి,జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ శక్తి మాత్రమే కాదు, ఇది ఒక కుటుంబం. ఈ కుటుంబంలోని ప్రతి జనసైనికుడు మాకు ఎంతో విలువైనవాడు. ఇక్కడకు ఒక సైనికునిగా వచ్చి, పార్టీ ఆశయాల కోసం నిరంతరం శ్రమించిన మన సోదరుడు మోడేపల్లి సంతోష్ కుటుంబానికి కలిగిన కష్టాన్ని జననేత తన కష్టంగా భావించి, అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, తన వంతు సాయంగా ఫ్రూట్స్, మందులు, 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కష్ట సమయంలో వారికి మేము కేవలం సానుభూతి చెప్పి వెళ్లడం లేదు.



ప్రముఖ న్యాయవాదిగా, జనసేన నాయకునిగా నేను మీకు హామీ ఇస్తున్నాను, ఈ కుటుంబానికి జనసేన పార్టీ పూర్తి స్థాయిలో అండగా నిలబడుతుందని, మన నాయకులు పవన్ కళ్యాణ్ ఆశయం జనసేన ఒక పార్టీ కాదు, ఒక కుటుంబం, జనసైనికులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడుగా ఉం డటమే నిజమైన రాజకీయ లక్షణం. ఈ కుటుంబానికి చట్టపరమైన సాయం, ఆర్థిక సాయం, భవిష్యత్తులో వారికి అవసరమైన ఇతర తోడ్పాటు అందించడా నికి మేము కట్టుబడి ఉన్నాము. నిస్వార్థంగా పనిచేసిన మన సైనికుని కృషి ని పార్టీ ఎన్నటికీ మరువదు. అతను త్వరగా, ఆరోగ్యంగా కోలుకునే శక్తిని, ఆ కుటుంబానికి భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటూ, మేము మీ వెంటే ఉన్నామని మరోసారి ధైర్యం చెప్పా రు. ఈ కార్యక్రమంలో, కొమెర అమ రయ్య, చరక బాలయ్య, ఉప్పుతోళ్ల ప్రసాదు, కొమెర శ్రీను, బత్తుల శివ, తదితరులు పాల్గొన్నారని తెలియజేశారు.

# పునరావాస కేంద్రాల పరిశీలన



**తెనాలి, మేజర్ న్యూస్ :** తుఫాను నేపథ్యంలోనే అధికారులు వర్షం సైతం లెక్కచేయకుండా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. రాష్ట్ర మంత్రి మనోహర్ ఓఎస్డీ ఏసురత్నం, త్రీ టౌన్ సీఐ సాంబశివరావులు మంగళవారం సాయంత్రం పునరావాస కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఉంటున్న ప్రజలకు సౌకర్యాలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని త్రీ టౌన్ పరిధిలో రేకుల షెడ్లు, పూరిళ్లల్లో నివసిస్తున్న వారితో పాటు శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించారు. వారి వద్దకు వెళ్లి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. అక్కడ ప్రజలకు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. రాత్రికి తుఫాను ప్రభావం పెరిగి భారీ వర్షాలు, ఈదురు గాలులు బలంగా వీచే అవకాశం ఉందన్నారు. వారిని బస్సులు ద్వారా పునరావాసం కేంద్రాలకు తరలిస్తున్నారు.

# తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం వెంగలాయపాలెం గ్రామం, పూలే నగర్ వాగు పోరంబోకు ప్రాంతలలో నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు నల్లపాడు లయోలా స్కూల్ లోని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకి భరోసా కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పునరావాస కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. పునరావాస కేంద్రాలలో అన్ని వసతులు కల్పించి త్రాగు నీరు, ఆహారం, వైద్యం కోసం మందులు ఏర్పాట్లును ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, వెంగలాయపాలెం గ్రామ సర్పంచ్ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో స్వల్ప వర్షపాతం

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచన



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి మండలంలో 0.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మోంథా తుఫాన్ కారణంగా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయని, పరిస్థితిని జిల్లా పరిపాలన యంత్రాంగం సమీక్షిస్తున్నదని ఆమె వెల్లడించారు. జిల్లాలో మరిన్ని ప్రాంతాల్లో కూడా స్వల్ప వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసరమైన అవసరాలు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, రోడ్లపై ప్రయాణించే వారు వర్షకాలంలో జాగ్రత్తలు పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ సూచనలను పర్యవేక్షిస్తూ ప్రజల భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# నియోజకవర్గం లో ఎమ్మెల్యే రామాంజనేయులు పర్యటన



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** మొంతా తుపాన్ నేపథ్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గం లోని పలు మండలాల్లో స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు పర్యటించారు. వట్టిచెరుకూరు, కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల్లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలను, పునవరావాస పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పునవరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, పునరావాస కేంద్రాల్లో అందరికి మంచి ఆహారం అందజేస్తున్నామని, దుప్పట్లు కూడా ఇచ్చామని చెప్పారు. ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కోవటానికి అన్ని టీమ్ లు సిద్ధం గా ఉన్నారని, ఎక్కడ చెట్లు పడిపోయిన, కరెంటు స్తంబాలు పడిపోయిన వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా పని చేస్తారని తెలిపారు. ప్రజలకు హెల్ప్ చేయటానికి కూటమి నాయకులు, అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారని తెలియజేసారు. అయన వెంట అధికారులు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో షేక్ రంజాన్ షరీఫ్ (ఆర్ఎంపీ - సామ్రాట్) మృతి



మృతుని కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలోని, నెహ్రూ నగర్ లో ఆర్ఎంపి ప్రాక్టీషనర్ షేక్ రంజాన్ షరీఫ్ (సామ్రాట్) మంగళవారం రోజు ఆకస్మికంగా మృతి చెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం రోజు తుది శ్వాస విడిచారు. గత 30 సంవత్సరాల నుండి నెహ్రూనగర్ వాసులకు వైద్య వృత్తిలో తక్కువ ఫీజులకే వైద్యం చేస్తూ, విశేష పేరు ప్రఖ్యాతులు గడించారు. అటువంటి వ్యక్తి ఆకస్మికంగా మరణించడంతో నెహ్రునగర్ వాసులు ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకొని గౌరవ అధ్యక్షులు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, మాచర్ల నియోజకవర్గ ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సిద్దేశ్వర చార్యులు, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, షేక్ నజీర్, రాణా ప్రతాప్ రెడ్డి, కిషోర్, సుభాని, ఎం శ్రీనివాసశర్మ, బి.శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో పాల్గొని, సామ్రాట్ కుటుంబ సభ్యులకు 10000 రూపాయల నగదు, మట్టి ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది అని తెలియజేశారు.

